ఖైదీగీతం

"కనకప్రవాసి"

జీమూతంలా చీకటి. జైలు ఆవరణంలో ఖైదీల గదుల్లో భీభత్స భయానకత ప్రదర్శిస్తున్నది. కొంచెం దూరంగా జైలు కటకటాల వనుకనుంచి చలికి వణుకుతూ సన్నగా ఒక ఖైదీ అర్ధరాత్రి పాట పాడుతున్నాడు.

నెం. 12వ గదిలో వున్న రామ్మూర్తికి మెలకువ వచ్చి లేచి కూర్చున్నాడు. ఆ సాయంకాలమే అతన్ని జైల్లో వేశారు. ఇంకా ఆ రాతి గోడల మధ్య పది సంవత్సరాలు గడపాలి. 'నా' అన్నవాళ్లు ఎవరూ లేనందుకు, ఏకాకి అయినందుకు ఏడ్చాడు. తనకి ముప్పయ్యో పడిలో పది సంవత్సరాల శిక్షకి 'తనకోసం అని' పడి ఏడ్చే వాళ్ళెవరూ లేనందుకు ఆనందించాడు.

పది సంవత్సరాలు— ఒకటి, రెండూ కాదు 'పది'-'పది' అంకెలో ఎంతో భీభత్సం కనిపించింది రామ్మూర్తికి. ఈ పది సంవత్సరాల్లో 'ప్రేమ-పెళ్ళి-సౌఖ్యం పిల్లలు, గృహం' ఇన్ని సృష్టించుకోవాలనుకున్నాడు. కాని ఇప్పుడవేమీ లేవు. సురచిర సుందర స్వర్గం వికలమై అట్లా చూస్తూండగానే చేయి నుండి జారిపోయింది-ప్రజలకు దూరమైపోయాడు.

"పది సంవత్సరాలు"—నేను మళ్ళీ ప్రజల్లోకి ముసలివాడినైపోవాలి. స్నేహితులూ పరిచయస్థులూ అంతా నన్ను మరచిపోతారు. ఒక్కరికీ నా జ్ఞాపకం వుండదు- అదంతా మరో ప్రపంచంలా వుంటుంది— నా ఆలోచనలు అందులోకి చొరవు, నా పనులు ఏ ఒక్కటీ కూడ గౌరవించబడవు- ప్రజల మధ్య మళ్ళీ మాట్లాడటం, నడవటం, తినటం అన్నీ కొత్తగా నేర్చుకోవాలి. ఎంత నేర్చుకున్నా ఆ ప్రపంచానికి దూరమే-ముసలివాడినైపోతాను—కాని ఏమీ చేయలేను. చేయలేకపోతాను" అని తనతో చెప్పుకొన్నాడు రామ్మూర్తి. అట్లా ఆలోచించుకు పోతున్నాడు. నవనాడుల్లోనూ వెచ్చగా, ఉరకలు వేస్తూ ప్రవహించింది రక్తం - హృదయం, తల కాళ్లూ చేతులూ ఏ పనికీ పనికి రావన్నట్లు ప్రవహించే రక్తం శరీరాన్ని కదపి కదపి రోదించింది. ఆలోచించే ప్రతిసారీ విచారం అతని ఆలోచనల్ని త్రోసివేస్తూ దూరంగా విసరివేస్తూంది అతనిలో అతన్ని.

"ఈ గోడలమధ్య ఎందుకూ బంధించడం- నన్ను ఒక్కసారే కడతేర్చివుండవలసింది" అని బిగ్గరగా అరిచాడు. చుట్టూ నిలిచిన గోడలు ఏ సమాధానం ఇవ్వలేదు. అతనిలో నఖశిఖ పర్యంతం ప్రవహించే రక్తవాహిని విలపించింది. అతని మేధ, ఆలోచనలూ ఆగి ఆగి ఏడ్చి బాధగా గిరగిరా పరిక్రమించాయి. గట్టిగా ఏడుపుకోసం గింజులాడాయి.

మర్నాడు ప్రొద్దున్న ఎనిమిదింటికి అతనికి అన్నం పెట్టేరు. తిన్నాడు. ఎందుకు తిన్నాడో అతనికి తెలియలేదు.

"నేనెందుకు తింటున్నాను? ఇంకా ముసలివాడిని అవటానికే తింటున్నాను. అందువల్ల నాకేం లాభం లేదే!"—ఒకపూట అతను అన్నం తినటం మానుకున్నాడు. ఆకలి దహించి వేసింది. అన్నం తింటే బావుండును అని తోచింది. ఏదో నేర్చుకోవాల్సిందీ తెలుసుకోవాల్సిందీ బోలెడు వుండగా ఏమీ తెలుసుకోకుండానే ఉన్న కొద్ది జీవితం మధ్యలో చచ్చిపోవటం ఎంత దుర్భరం?—తిరిగి భోజనం వండించినప్పుడు అతను మరి ఆలోచించకుండా తినేశాడు. కాస్సేపటి వరకూ ఆలోచనలు విచారం దగ్గరనుంచి తప్పుకున్నాయి. ఏదో వింత అందం, అచేతనపు వస్తువుల్లో సహృదయత అతనికి చుట్టూ తోచింది.

ఒకచోట ఆవరించిన పచ్చదనంలా, వరిపొలాల ప్రకృతి అందం పైరు గాలికి రెపరెప లాడుతూ బహు రామణీయకంగా వుంది. ప్రసరించే సూర్యుని తీక్ష్ణతకు మధ్య మధ్య మబ్బుల ఆటంకంతో ఆవరించిన పచ్చదనం రంగులు మారుస్తూంది. తూర్పు, పడమరల మధ్య ఉదయం సాయంకాలం రాత్రి చంద్రుడికిందా నక్షత్రాలకింద మహాద్భుతంగా ప్రకృతి మారిపోతూవుంది, విలక్షణంగా మారిపోతూవుంది. రామ్మూర్తి లోపలకూడ అట్లానే వుంది—

భోజనం ముగించేసరికి మెరుపు శబ్దవేగంతో, నిత్య నవోద్వేగంతో తిరిగి ఆలోచనలు అతని దగ్గర కొచ్చాయి. అప్పుడు జ్ఞాపకం వచ్చింది రామ్మూర్తికి 'తను ఒక ఖైదీనికదాని!'

"నాకు ముసలితనం వస్తే అప్పుడుకూడా పైరుచేల అందం ఇప్పటి మాదిరిగనే వుంటుందా! అప్పటి నా ముసలికళ్లతో మరి అట్లే చూడలేను!"—గోడకేసి ముఖం తిప్పుకొని ఏడ్చాడు. అదేగోడ ఎప్పుడూ తన ఆలోచనలకు కారణం అవుతూంది.

సరిగ్గా అదేగోడ! పాపం! అక్కడ ఎంత కాలంనుంచి వుందో ఆగోడ, అసలు ఎందుకొచ్చింది అక్కడికి అది! ఆగోడను కట్టిన వాళ్లెవరో! ఆ గోడకేసి పరీక్షగా చూడ నారంభించాడు రామ్మూర్తి. అతను అనుకున్నంత పాత గోడకాదది. ఇంకా మంచి బలంగావుంది. అట్టే పాతబడలేదు. తన ముత్తాత అంత పాతది కాకపోవచ్చు- అయినా అది పాతదిలాగే కనిపించింది. ఆ పాతదనానికి వెయ్యిరెట్ల బలంవుంది కొత్తదనంకన్నా. ఎన్నో చిన్న జీవితాలు కృంగి, స్వాతంత్ర్యంకోసం ముసలరికాన్ని ధరించాయి ఆ పాతగోడల మధ్య ఇరుకు ప్రదేశంలోనే!

తనను తను అట్లా ఆలోచిస్తూంటే, ఆగోడ ఎట్లా వచ్చిందో, దాన్నెవరు నిర్మించారో రామ్మూర్తికి తెలిసింది. వాళ్ళంతా తన సోదరులే! తన దేశీయులే! వాళ్లు సంతోషంతోనూ, హృదయ పూర్వకంగానూ ఆ పనిచేయలేదు—అధికారులచే ఆజ్ఞాపించబడి, జీతాలు పుచ్చుకొని ఆ పని చేశారు—లేకపోతే పస్తులే! వాళ్లు ఈ గోడలు తమకోసం, ఇతరులకోసం కట్టారు. వెలుగు లేకుండా పైన చదును చేశారు, కిటికీలు లేకుండా చేశారు, వెలుగు ప్రవేశిస్తుందేమో అని భయం- ఉన్న ప్రదేశం కొంచమే! అయితే! ఎన్ని గదులుగా విభజించారో! వాళ్ళ సోదరులకోసం ఆనాడు సిద్ధంచేశారు.

అందులో మానవుడు ఎందుకూ పనికిరానివాడిగా దాచబడతాడు. స్వల్పం స్వల్పంగా తను తానే భూశయనం చేసుకోవడానికి—ఒకానొక రోజున ఒకడికి, మరొకడికి తేడా లేకుండా అనురూపంగా తయారవుతారు. ఈ పది సంవత్సరాల అతని దుర్భర జీవితం, ఆ గోడల ఆనంద సంరంభంలో ఎగిరిపోతుంది—

"తమ్ముడూ! ఒరే తమ్ముడూ! నాకోసమే కట్టావా ఈ ఖైదు!"

అని కేక పెట్టాడు రామ్మూర్తి. జైలుగోడలు నిర్మించిన తమ్ముళ్ళ మృతకాత్మలు కూడ ఏ సమాధానం ఇవ్వలేదు—అకస్మా

త్తుగా అతనిలో ఆలోచనలే వాటికి సమాధానం చెప్పాయి–”

"ఎందుకూ! మేం ఏమీ చేయలేం! మేమంతా ఈ పాడైపోయిన భాగాలం–అదిగో చూడు–అదే కన్నం! అని పిలవబడుతూంది–మానవులు ప్రపంచం అంతటా గోడలు నిర్మిస్తున్నారు. ఒకళ్లనుంచి వేరొకరు విడిపోయి, విడిపోయి తెలియనితనంలో, క్రూరత్వంలో, భయంలో–గోడలు నిర్మిస్తున్నారు. కారణం వాళ్ళకేం తెలియదు. అందుకే ప్రజలు ఒకళ్ళని చూచి మరొకరు భయపడుతుంటారు. భయపడుతూనే కిరాతకులైపోతారు. వాళ్లు ఇక్కడే కాదు గోడలు నిర్మిస్తే. ప్రపంచం ప్రపంచం అంతటిలో ఇట్లాంటివే గోడలు.

రామ్మూర్తి జైలు గోడ మీద చెయ్యి ఆనించాడు. దాంతో దాని బలం, లోతూ స్ఫురించినట్లయింది. ఎంత బాగా కట్టబడింది. ఈ కట్టుబడిలో ఎంత డాయి ఉపయోగించారో ఏమో ఈ జైలు మానవుడి అంతం ఎన్ని పదుల సంవత్సరాల్లో కాబోతున్నా చూస్తుంది.

"సోదరులారా!” అన్నాడు రామ్మూర్తి. "నేను మీ కోసం చాలా చింతిస్తున్నాను. మీకు స్వేచ్ఛ రావటం అంటే నాకుచాలా దూరం అన్నమాట. మీరింకా ముసలివాళ్లు కాకుండానే నేను చావాలా! ముసలితనం మంచిదేకదూ! అవునా కాదా! కాని అది చాలా దూరాన వుంది.”

జైలుగోడను జాలి దల్చాడు రామ్మూర్తి. మెరుపులా ఒక ఆలోచన తోచిందతనికి. ఆ ఆలోచన నిలబడి నిటారుగా అతనికేసి తీక్ష్ణతతో చూసింది. అది ఒంటి కాలిమీద ఒకే వ్రేలి మీద నిలబడినట్లుకూడతోచింది. చలనరహితంగా అట్లా కనిపించటానికా అన్నట్లు ఎంత కాంతివంతంగా వేగంగా అతిసిద్ధంగా వుంటుందని” తరవాత అది ఒక చేయి ఎత్తి తనని తట్టినట్లు అనిపించింది రామ్మూర్తికి.

"మనం బయటికి పోదామా!” అంది ఆలోచన.

"ఈ కటకటాలు గోడలూ మనల్ని వెళ్ళనివ్వవు–మనం ఇప్పుడు ఖైదులో వున్నాం” అన్నాడు రామ్మూర్తి.

"నాకు అవకాశంలేని గోడ అనేదే లేదు” అతని ఆలోచన చెప్పింది. అది కాలితో అతన్ని ఒక్క తాపుతన్ని మాయమైంది. కాస్సేపు చూసి మళ్ళీ దగ్గరకు వచ్చింది.

"బయట సూర్యుడు నిన్నటి వర్షంకూడ చూడకుండా ఎట్లా ఎర్రనైపోతున్నాడో” అంది.

"అవును” అన్నాడు రామ్మూర్తి వెంటనే.

"అక్కడ వర్షం బాగా కురిసింది” అతని ఆలోచన ఇంకా ముందుకు సాగింది. బావులు నిండి వున్నాయి. పర్వతాలనుంచి వర్షపు నీళ్లు జేగురురంగుగా విసురుగా ప్రవహిస్తున్నయి. బురద నిలవ నీటిలో కప్పలు పాటలు పాడుతున్నాయి. వరి పొలాలు ఇంకా పచ్చగా కనుపించటానికి ప్రయత్నిస్తున్నాయి.”

"నాకు తెలుసు” అన్నాడు రామ్మూర్తి వర్ణన విన లేక విసుగ్గా. మిగిలిన ఆలోచనలు వట్టంగా మూగుతున్నాయి. అతను లోపలకూ బయటకూ తిరుగుతున్నాడు. వాళ్ళు అధిగమించలేని 'గోడే లేదు' అది మాత్రం నిజం. అవి అతనిలో చొరబడుతున్నాయి. అతని చుట్టూ ముసిరినాయి. రామ్మూర్తి వాటి ఇష్టం వచ్చినట్లు రానిస్తున్నాడు, పోనిస్తున్నాడు. వాటన్నిటికి స్వాగతం చెప్పాడు. అవి అతనిలో నిలవదల్చుకుంటే నిలవచ్చు పోదల్చుకుంటే బయటికి పోవచ్చు.

రామ్మూర్తి ఒక రకమైన స్వాప్నికదశలో కూర్చునిపోయాడు. "ఈ గోడ ఇట్లా నీరసంగా క్షీణించిపోతూందేం” తనలో తాను చెప్పుకొని నవ్వుకొన్నాడు. ఆనవ్వుతున్నప్పుడు అతని ఆలోచనలు బయటికీ లోనికీ తిరుగాడాయి.

* * *

ప్రస్తుతం అతను సంగీతం ప్రారంభించాడు. మొదట కప్పల పాటలను అనుకరించాడు, తరువాత పక్షులవి. –భోజనాలకు ఖైదీలను బయటికి తీసికొని వచ్చారు. ఒక్కసారి బయటి ప్రపంచం చూదామని దగ్గరగా వున్న కొంచెం ఎత్తయిన ప్రదేశం ఎక్కి చుట్టూ అవలోకించాడు. ఆనందం పట్టలేక రెండు మూడు పార్లు ఈలలు వేశాడు. జైలరు రామ్మూర్తిని ఒక్క కేక వేసి క్రిందకు దిగమన్నాడు. అతని మాట రామ్మూర్తి లెక్క చేయలేదు–అట్లానే నిలబడి గట్టిగా నవ్వ ప్రారంభించాడు "ఉన్నతుడా! సర్వరక్షకా! దయాళూ! నన్ను క్షమించు-నన్ను. నేను మరచిపోయాను-నే నిప్పుడెక్కడున్నానో నాకు జ్ఞాపకంలేదు. ఇవాళ ఎంతో అందమైన రోజు-మరికాదూ?”

జైలరు కోపగించి, రామ్మూర్తిని నెం 12 లోకి గెంటి తాళం వేసేశాడు. అతను

శ్రీ అంబాళ్
ఆఫీసర్స్ నస్యము



1 తులము టిన్నులలో అన్నిచోట్ల దొరుకును.
శ్రీ అంబాళ్ అండు కంపెనీ.
తపాలు పెట్టె నెం. ౫. మదరాసు.

నిద్రపోదా మనుకున్నాడు. పూర్తిగా అలసిపోయాడు–కాని చాలా విచిత్రంగానే అతనిలోనికి బలం వచ్చింది– “నిజంగా అతను చెప్పినట్లు అది ఒక అందమైన రోజు.”

ఆ తర్వాత రోజులు మరింత అందంగా దొర్లిపోయాయి. అతని ఆలోచనలు మరింత వేగంగా ప్రయాణించాయి. అతన్ని అవి ఎప్పుడూ ఒంటరిగా వొదలేదు. అత నెప్పుడూ తన్ను తాను మరచిపోతున్నాడు. అది తెలీసికోకుండా పాటలుపాడుతున్నాడు. రామ్మూర్తి చేసే గోలకు జైలరు ఎన్నో విధాల అతన్ని శిక్షించాడు. లాభం లేకపోగా పై అధికారికి ఫిర్యాదుచేసి మరో గదిలో రామ్మూర్తిని పెట్టించాడు. ఇన్నిటినీ అతిక్రమించి రామ్మూర్తి పాడుతున్నాడు. తన కుటుంబీకులు పదిమంది ఒకేసారి చనిపోయినట్లు కూడ ఏడుస్తున్నాడు. స్వతంత్రుడుగా వున్న రోజుల్లో జీవితం ఎన్ని విధాలుగా అతన్ని గాయపరచిందో, అన్నిటినీ ఒకటి తర్వాత ఒకటిగా అతను క్రుంగదీస్తున్నాడు. అతని హృదయంలోని ప్రతి గాయంనుంచీ ‘దయాత్వం’ అనేది ఇంకా పైకొచ్చి అతన్ని సంఘం నలుగురిలోనూ ఉంచ చూస్తూంది– రామ్మూర్తి జైలుగది ఈ విధమైన చిన్న చిన్న దయాత్వాలతో నిండ నారంభించింది. అవి ఇతన్ని కలియజుట్టి కూర్చుని వున్నాయి. అవి అతనిపై జాలిగా వ్రాలుతాయి. అవి నవ్వుతాయి–వెక్కిరిస్తాయి. అతన్ని ఇటూ, అటూ త్రోసివేస్తాయి. ప్రతీ ఉదయం అతను లేచేసరికల్లా అవి రామ్మూర్తిని ‘సువిశాల భావాంబర వీధి’ లోనికి నెట్టుతాయి. అతను తన గది వదిలేసి ఆ రాతిగోడల్ని అధిగమించి, ఆతనికి ఏనాడూ పరిచయం లేని వాళ్ళ లోకంలోకి, ఏవో విచిత్రంగా మెరిసే మైదానాల్లోకి వాటితో వెళ్ళిపోతాడు.

ఆ విచిత్రాలన్నిటిని అతను ఒక పాట క్రింద అల్లుకుంటున్నాడు. నిశ్శబ్దంగా కూర్చుని బుఱ్ఱలో ఆ పాటను పెంచుతున్నాడు రామ్మూర్తి. జైలరు అతన్నిగూర్చి అధికారికి మరి ఫిర్యాదు చేయలేదు- “అతనిలో ఉద్రేకం పూర్తిగా చచ్చింది. అతనిప్పుడు చాలా బాగున్నాడు”–అని జైలరు అధికారితో చెప్పాడు. సూపరింటెండెంట్, రామ్మూర్తి పిచ్చి ప్రవర్తన చాలామట్టుకు తగ్గినదని నిర్ణయించాడు. ఈ మూడేళ్ళ జైలు జీవితంలోనూ రామ్మూర్తి ఎన్నో వందల మంచిపేరులు తెచ్చుకున్నాడు జైలు అధికారులచే-కాని వాటినిగురించి రామ్మూర్తికి ఏమత్తూ తెలియదు. అతను అల్లుతున్న పాట పూర్తి కావచ్చింది. దాన్నిగూర్చే అతను పూర్తి శ్రద్ధతీసికొన్నాడు–”

అది చాలా సొగసైన పాట. చిన్నపిల్లల్నిగూర్చీ తారుణ్యపు తొలిదినాల ఉత్సాహంగూర్చీ, జీవితం చివరిదశలో పరిభ్రమణనూ గూర్చే ఆ పాట అల్లాడు. పాట పూర్తయింది.

బయట ప్రపంచం అంతా పువ్వులూ, చిగుళ్లూ తొడిగింది. నిండు పచ్చదనాల వరిపొలాల సజీవహృదిలో సంగీతం తీగలు సాగుతూంది. ప్రతీ చెట్టూ చిరుగాలి

విసుగు రెపరెపలకు ఏవేవో కొత్తకొత్త సువాసనలు వ్యాపిస్తున్నాయి. మిలమిలలాడే ఆకులూ, కంకెలూ, తీగలూ, రామణీయక దృశ్యాన్ని జ్ఞాపకం చేస్తున్నాయి. రామ్మూర్తి ఆ అన్నిటి మధ్యా వున్నాడు. ఓ! అవును, అతను అక్కడే వున్నాడు. అప్పటికి అతని పాట సమగ్రసమాప్తి నందింది. చుట్టూ నిలచిన గిరిశిఖరిపైకెక్కి చుట్టూ గ్రామాలు, మైదానాలు చూస్తున్నాడు. ఆరోజు ఏదో పండుగ. ప్రజలు ఆ పండుగలో ఆనందిస్తున్నారు. ఎందుకు ఆనందిస్తున్నారో, ఎందుకు ఆనందించాలో వాళ్ళకే తెలియదు. కాని అతనికి తెలుసు. దానంతటికీ కారణం నిత్యజీవిత ప్రకృతిలోని పసితనం. అది మరొక్కసారి మానవుని భ్రష్టత్వం అనేదే యెరుగని నేత్రాలవైపు పరిశీలనగా చూస్తున్నది, విస్పష్టంగా చూస్తున్నది. గతంలోని మెరిసే పవిత్రతకోసం—వందల, వేల సంవత్సరాల తప్పిదం, క్రౌర్యం ఆవరించిన ప్రపంచాన్ని ముట్టబెట్టటానికి చూస్తూంది. కాని అది తప్పిపోయింది. ప్రకృతి, ఎప్పుడూ కాని 'పసిపాప' అయిపోయింది. రామ్మూర్తి తన బుఱ్ఱలో పూర్తయిన పాటతో, తన ఆలోచనామార్గాన్ని అనుసరించి గ్రామగ్రామానికీ వెళ్ళాడు. అతను వెళ్ళిన చోటల్లా అతనికోసం అసంఖ్యాక ప్రజానీకం ఎదురుచూస్తూనే వుంది. అతను ఏమీ మాట్లాడటం లేదు. ఆ పాట భావం అతని ముఖంలోనే వుంది. ప్రజలు గుమిగూడి అతని ముఖంలోకి చూస్తున్నారు. అతని ముఖంలో చూచిన విషయం ఇతరులతో చెప్పటానికి పరుగెడుతున్నారు. అతనికన్న ముందు అతని పాటలోని భావం ప్రచారం జరుగుతూంది. ప్రతిచోటా స్త్రీలూ పిల్లలూ అతనిపై పూలమాలలు విసురుతున్నారు. పూర్తిగా పూలమాలలతో రామ్మూర్తి కప్పబడిపోయాడు. అనిర్వచనీయమైన గుబాళింపు అతని మెడను చుట్టివేసింది. తన చుట్టూ చేరిన ఆ ముఖాలను చూడలేకపోయాడు. జనుల కంఠాలను వినలేకపోయాడు. ఇంకా ముందుకు, ఇంకా ముందుకు అతను పరిక్రమించాడు, దీర్ఘనిద్ర వరకూ వచ్చాడు.

ఆ సాయంకాలం, సూర్యాస్తమయానికి కొంచెం ముందు జైలరు రామ్మూర్తి గది తలుపు తెరిచి, లోపలకు చూశాడు. తిరిగి మరి చూడకుండా ఒకే పరుగు తీశాడు పోలీసు అధికారిని తీసికొనిరావటానికి. విషయం ఏమీ అర్థంకాలేదు పోలీసు అధికారికి. జైలు నిబంధనలుమాత్రం అతిక్రమించబడినట్లు తెలిసి భయపడి రామ్మూర్తి గదితలుపు వరకూ వచ్చాడు.

లోపల రామ్మూర్తి నిశ్చలంగా సమాధిలో కూర్చుని వున్నాడు. అతని చుట్టూ పువ్వులదండలు వ్రేలాడుతున్నాయి. గది అంతా సరిక్రొత్తవింతసువాసనలు వెదజల్లుతున్నాయి. ఆ గది ఆ సువాసనలతో నిండిపోయింది.

"ఏయ్! నీ కా పువ్వు లెక్కడివి?" అధికారి ప్రశ్నించాడు రౌద్రమూర్తిలాగ. రామ్మూర్తి సమాధానం చెప్పలేదు.

"వెధవ్వేషం! వెళ్ళి ఒక్కటి తగిల్చియ్యవోయ్, వెధవ నిద్ర నటిస్తున్నాడు!" అన్నాడు అధికారి.

"నాకు భయం బాబూ!" అని జవాబిచ్చాడు జైలరు వణుకుతూ.

అధికారి విసురుగా వెళ్ళి ఆ పని తనే చేశాడు. అధికారి స్పర్శతో అతనికి రామ్మూర్తి సాష్టాంగపడినట్లు సాగిలపడ్డాడు. అతని ముఖం భూమికి ఆనింది. ఒక్కసారిగా అతని పైదండల్లో వున్న పువ్వులన్నీ వాడిపోయినవి. ఒక్క సువాసన మాత్రం మిగిలిపోయింది.

అధికారి వెనుదిరిగి భయంతో ఆ గది నుంచి ఒకేపరుగు తీశాడు. రామ్మూర్తి జీవితంలో ఎప్పుడూ అంత చచ్చిపోయినట్లు లేడు ఎప్పుడూ లేనంతగా మరణించాడు. అందుకే అధికారి భయభ్రాంతుడైనాడు.

తమకు అర్థంకాని విషయాలను గురించి సాధారణంగా మానవులు భయపడుతుంటారు. అదోమార్గం.

రామ్మూర్తి ఆ మూడేళ్ళూ జీవించిన ఆ గది గోడలకు అతని పాటపట్టుకొని వుంది. ఏవో అర్థంకాని నిరుపయోగమైన రహస్యాల్ని తనలో వుంచుకుంది. ఏ ఖైదీనయినా ఆ గదిలో పెట్టినప్పుడు వెఱ్ఱిగా ఒక పాటపాడతాడు. ఆ పాటకు అర్థం వుండదు. వున్నా తెలీదు.

జననానికి మరణానికి మధ్య
స్వాప్నిక నిరోధసంధ్య కాంతి.'

(ఒక జైలుపక్షిని దృష్టిలో ఉంచుకొని)

★

రు 1000 బహుమానం

లెప్రసీ క్యూర్

(రిజిష్టర్డు)

కుష్ఠు, బొల్లి, సుఖరోగాదులకు గ్యారంటీ చికిత్స.

అన్ని భాషలలోను కేటలాగు ఉచితం.

లక్ష్మి అండ్ కో

(రిజిష్టర్డు)

H. O. వాల్తేరు, ఆర్. యస్.

బ్రాంచీలు:

2/135 బ్రాడ్వే, మదరాసు.

గాంధినగర్, విజయవాడ.

కటక్, సికింద్రాబాదు,

రాజమండ్రి etc.

ప్రపంచ ప్రఖ్యాత మద్రాసు నశ్యం

నాణ్యతయే దానిఘనత

ఒకసారి కొంటే తిరిగి వదలిపెట్టరు

నశ్యములలో ఉత్తమమైనది పట్నం నశ్యమే. కాని అత్యుత్తమమైనది, అందరూ కోరునది, కారం, నాణ్యత, సువాసన గలది. అప్పాదురై నశ్యమే.

అ. అప్పాదురై ముదలియార్ & సన్స్

ఆచారప్పన్ వీధి, పోస్టుబాక్సు నెం. 189, మద్రాసు-1.